# ముఖచిత్రం గురించి మూడు ముక్కలు

## నయాగరా జలపాతం

ముఖచిత్రం : నయాగరా జలపాతం. గ్రహించినది : చి. శ్రావ్యశ్రీ అయినాపురపు.



ఉరకలేసే జలపాతాన్ని చూస్తే మనసు ఆనందంగా, ఆహ్లాదంగా విహరించని వారెవరుంటారు? ప్రవహించేటప్పుడు వినిపించే శబ్దాలు శ్రావ్యంగా, ఒక్కొక్కసారి సమాధిస్థితిని కూడా కలిగిస్తాయి. ఈ కారణము చేతనే పూర్వము ధ్యానయోగము అధ్యయనము చేసేవారు నదీనదముల ప్రక్కన, జలపాతముల చెంత, ఎత్తైన పర్వతములపైన వారి నివాసములను ఏర్పరచుకొనేవారు. ఎన్నో దేవాలయములు, మున్యాశ్రమములు నదీ తీరమున ఏర్పడుటకు ఇదొక కారణము. ఎత్తైన ప్రదేశపు అంచునుండి, లోయలోకి జారుతున్న ఓ నీటి బిందువులో ఉన్నట్లు ఊహించుకోండి. ఆ ప్రవాహంతో పాటు ప్రయాణం చేస్తున్నట్లు ఊహించుకుంటే, ఆ అనుభూతి వర్ణనాతీతం. జీవాత్మ పరమాత్మను కలిసినపుడు కలిగే బ్రహ్మానందం, ఈ దృశ్యం జ్ఞాననేత్రంతో చూసినపుడు అవగతమౌతుంది.

**- సుశ్రీ.**